RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 04 మంగళవారం సంపుటి : 29 సంచిక : 31



2లో

## శ్రీశైల మల్లన్న సేవలో మాజీ ఎమ్మెల్యే అన్నా

# నేడు రజిత రథం పై విహరించనున్న చెన్నకేశవ స్వామి



### - వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వశక్తులు వడ్డిన యక్కలి

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు నేడు వెండి రథం పై పురవీధులలో విహరించనున్నారు. రథసప్తమి పర్వదిన సందర్భంగా స్వామివారు సప్త వాహనాలపై విహరించనున్నారు. తెల్లవారుజాము నుండి రాత్రి పొద్దుపోయే వరకు వాహనాల ఉత్సవాలు మాడవీధులలో వైభవంగా నిర్వహించేందుకు రథసప్తమి ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం నేతృత్వంలో రథసప్తమి ఉత్సవాలు 2లో

# వివాదస్పద స్థలాన్ని

### పరిశీలించిన సబ్ కలెక్టర్ త్రివినాగ్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (ఫిబ్రవరి 03): పట్టణంలోని స్థానిక మార్కాపురం రోడ్డులో గల వివాదాస్పద స్థలాన్ని సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ సోమవారం పరిశీలించారు. 2లో



## శ్రీశైల మల్లన్న సేవలో మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, శ్రీశైలం (ఫిబ్రవరి 03): గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వై ఎస్ ఆర్ సి పి సమన్వయకర్త అన్నా రాంబాబు సోమవారం శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించారు. శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబికా దేవీ లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నా రాంబాబు వెంట అన్నపూర్ణ సత్రాల అధ్యక్షుడు గోళ్ళ రత్నం బాబు, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు రజిత రథం పై విహరించనున్న చెన్నకేశవ స్వామి

మొదటి పేజీ తరువాయి

వైభవోపేతంగా నిర్వహించనున్నారు. వక్కలగడ్డ మల్లికార్జున, ఆలంపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసు అధికారులు రథసప్తమి ఉత్సవాల నిర్వహణలో ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు బందోబస్తు చర్యలు చేపట్టారు. మునిసిపల్ అధికారులు మాడవీధుల్లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలను తిలకించేందుకు రానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## వివాదస్పద స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ త్రివినాగ్

మొదటి పేజీ తరువాయి

జరిగిన విషయమై ఆరా తీశారు. 58 సర్వే నెంబర్ ఒకరి భూమి మరొకరికి అక్రమంగా ఆన్లైన్లో చేశారని రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పలువురు బాధ్యులుగా ఉన్నారని ఆరోపణలు రావడంతో ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. రికార్డులు ప్రకారం ఆయన వాటిని స్థానిక సర్వేయర్ల తో కొలతలు చేపట్టారు. రికార్డులు ప్రకారం ఎలా ఉంది అందులో స్థానికులు ఎవరు భూమి రిజిస్ట్రేషన్ ఎవరు చేశారనే విషయాలపై ఆరా తీశారు. సంబంధిత రిజిస్టర్ పంచాయతీ కార్యదర్శి విచారణ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు.









## కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఫిబ్రవరి 03): ప్రభుత్వ ఉద్యోగులకు 3వ తేది వచ్చినా ఇంకా జీతాలు పడలేదని కూటమి ప్రభుత్వాన్నీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ట్విటర్ వేదికగా సోమవారం ప్రశ్నించారు. 3 వ తేదీ వచ్చింది... చంద్రబాబు మీ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు రాలేదు. ఉద్యోగులకు 1 వ తేదీ జీతాలు ఇవ్వడమే నా ప్రభుత్వ ఘన విజయమని సెలవిచ్చారు కదా, జనవరి నెలలో 6 వ తేదీ, ఫిబ్రవరిలో 3 వ తేదికి ఇంకా జీతాలు రాలేదు' అని ఎక్స్ లో పోస్టు చేశారు.

## గిద్దలూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ దామోదర్



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఫిబ్రవరి 03): గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషను ఎస్పీ దామోదర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనాలను, పరిశీలించారు. స్వయంగా సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదు దారులతో మర్యాదగా నడుచుకోవాలని సమస్యలతో వచ్చే ప్రజలకు భరోసా కల్పించమని తెలియజేశారు. పోలీసు స్టేషన్ ఆవరణలో తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఎస్పీ దామోదర్ వెంట ఎస్బీ సీఐ రాఘవేంద్ర కూడా ఉన్నారు.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సెక్రెటరీగా నాదెళ్ల శ్రీనివాసులు



అగ్ని న్యూస్,కంభం (ఫిబ్రవరి 03): వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సెక్రెటరీగా కంభం పట్టణానికి చెందిన నాదెళ్ల శ్రీనివాసులను నియమించడం జరిగినది. ఆ సంస్థ ఫౌండర్ అధ్యక్షులు తిరువీధి వేణుగోపాల్, తనను నియమించడం పట్లవారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థ ఎదుగుదలకి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అందరినీ కలుపుకొని పోయి సంస్థ ద్వారా నిరుపేదలకు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

### కమలా కాన్సెప్ట్ స్కూల్ లో అంగరంగ వైభవంగా

## అక్షరాభ్యాస మహోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 03): పట్టణం లోని కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు మాఘ శుద్ధ పంచమి, వసంత పంచమి వేడుకలు వేధ మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల హెడ్మాస్టర్ మద్దికుంట్ల పెద్ద పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెనుగొండ పవన్ కుమార్ పాల్గొన్నారు. చదువుల తల్లి సరస్వతి దేవి కి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ అక్షర స్వీకార మహోత్సవం వలన చిన్నారులకు విద్యా బుద్ధులు, సత్ ప్రవర్తన, మంచి తెలివితేటలూ అలవరుతాయని తెలిపారు. అనంతరం హెడ్ మాస్టర్ పుల్లయ్య మాట్లాడుతూ చిన్నారులను చిన్న తనం నుండే పాఠశాల కు పంపడం వలన వారిలో క్రొత్త విషయాలు నేర్చుకొనే సామార్థ్యాలు అలవడుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో చిన్నారులు వారి తల్లిదండ్రులు హాజరై వేదమాంత్రోచ్చారణ లో మధ్య అక్షర స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేశారు.వేద పండితులు చిన్నారులకు సరస్వతి దేవి కరుణా కటాక్షాలు ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులకు పలక, బలపం అందించి, మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వాసవి విద్యానికేతన్ లో అట్టహాసంగా

## అక్షరాభ్యాస కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 03): స్థానిక వాసవి విద్యానికేతన్ లో డైరెక్టర్ ప్రిన్సిపాల్ కే. రంగయ్య, ఎ ఓ రంజిత్ కుమార్ ల ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వేద పండితుల ఆశీర్వచనాలు ప్రారంభించి పూజా కార్యక్రమాలు చేపట్టి పాఠశాల యాజమాన్యం పంచి పెట్టిన పలక బలపం తో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు సరస్వతీదేవి శ్లోకాలు పఠించారు. హంస వాహిని వాగ్దేవి అయిన సరస్వతి దేవి జయంతి ని పురస్కరించుకొని వసంత పంచమి ని జరుపు కుంటామని పంతులు వివరించారు. అక్షరాభ్యాసం అనంతరం పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు, మిఠాయిలు, తల్లిదండ్రులకు తాంబూలం పంచడం జరిగింది.ఇటువంటి కార్యక్రమాలు చేయడంలో రంగయ్య కు సాటి లేరని తల్లిదండ్రులు కొనియాడారు. సుమారు 50 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేయించుకున్నారు.

## రాచర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్




అగ్ని న్యూస్, గిద్దలూరు (ఫిబ్రవరి 03): రాచర్ల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ సోమవారం తనిఖీ చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలని సూచించారు. అవగాహన తోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట సాధ్యమని తెలిపారు. సిబ్బంది సంక్షేమాన్ని చూడడంలో స్థాయి భేదం అడ్డు కాదని జిల్లా ఎస్పీ నిరూపించారు. పోలీస్ స్టేషన్లో నిర్వహించే పలు రికార్డులు పరిశీలించి, నమోదైన కేసుల పైఆరా తీశారు. ఎస్పీ వెంట గిద్దలూరు సీఐ రామకోటయ్య కూడా ఉన్నారు.

## గాయాలైన జీవాలకు చికిత్సను అందించిన పశు వైద్యాధికారులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఫిబ్రవరి 03): మండలం లోని తాళ్లపల్లె గ్రామంలో చిన్న తిరుమలయ్యకు చెందిన గొర్రెలు, పొట్టేళ్ళు, గొర్రె పిల్లలు కలసి 30 జీవాలు కుక్కల దాడిలో మృతి చెందిన విషయం విధితమే. అయితే గాయాల పాలైన 8 జీవాలకు పశు వైద్యాధికారి శ్రవణ్ కుమార్ స్పందించి తనతో పాటు వి యల్ ఓ రంగనాయకులు, ఏ హెచ్ ఏ మోహన్, పశు వైద్య సిబ్బందితో కలిసి గాయాలైన జీవాలకు అవసరమైన టీకాలు, మందులతోఆది, సోమ వారాలలో చికిత్స అందించారు. పశు వైద్యాధికారులకు, చిన్న తిరుమలయ్య కృతజ్ఞతలు తెలిపారు.



Reception : 08596- 223434
VIHARI GRAND INN
Beside Police Station
Markapur - 523316

# అనాధ ఆశ్రమానికి నిత్యవసర సరుకులు అందచేత



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఫిబ్రవరి 03): పట్టణం లోని పి ఆర్ కాలనీలో ఉన్న సంజీవిని అనాధ వృద్ధాశ్రమం, సంజీవని ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థకు మార్కాపురం వాస్తవ్యులు బొజ్జ పాండు వర్ధంతి జ్ఞాపకార్థం సందర్భంగా పాండు రెండవ కూతురు, శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కాలేజీ చైర్మెన్ మద్దికట్ల మాధవి,సంజీవిని ఫౌండేషన్ లో బియ్యం, కూరగాయలు నిత్యవసర వస్తువులకు గాను 3000 రూపాయలు అందజేశారు.శ్రీవెంకటేశ్వర ఐటిఐ కాలేజీ కరస్పాండెంట్ మద్ది కట్ల దివాకర్ మాట్లాడుతూ సంజీవిని ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి మా వంతు సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హైందవి, మానస, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# బోడపాడు లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 03): మండలం లోని బోడపాడు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి దేవి వసంత పంచమి వేడుకలు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి చేసిన ప్రత్యేక పుష్పాలంకరణ అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులతో ప్రత్యేకంగా సరస్వతి దేవి ప్రార్థనలను ఆలపించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి ప్రత్యేకతను విశిష్టతను విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు.చదువుల తల్లి సరస్వతి దేవి యెక్క విశిష్టమైన రోజు అని అమ్మవారి కృప, కరుణ కటాక్షం ప్రతి విద్యార్థి పైన ఉండాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో విద్యలో మంచి ప్రతిభను కనబరచాలని చదువుల తల్లి సరస్వతీ దేవి ని వేడుకోవాలని విద్యార్థులను కోరారు. సరస్వతి దేవి వసంత పంచమి సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పాయసాన్ని ప్రత్యేకంగా చేయించి ప్రసాదంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, షఫీ, హనుమంతు, డీలర్ గంగిరెడ్డి రామకృష్ణారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ రంగనాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు సాదుల శేఖర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో సామాజిక తనిఖీ బృందం తనిఖీ





అగ్ని న్యూస్,తర్లుపాడు (ఫిబ్రవరి 03): డిప్యూటీ సియం కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు లు రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసి పాఠశాల స్థితిగతుల పై రిపోర్ట్ తయారు చేయాలనీ ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు జిల్లా లో 76 పాఠశాల తనిఖీ బృందం కలుజువ్వలపాడు గ్రామం లో గల కేజీబివి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థుల తో సమావేశం నిర్వహించి పాఠశాల హాస్టల్ లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల తరగతి గదులను పాఠశాల మొత్తం విద్యార్థులు ఎంత మంది రికార్డ్ ను తనిఖీ చేసారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేరా అని పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లెవా అని ప్రశాంతమైన వాతావరణం ఉందా లేదా అని తనిఖీ చేసి విద్యార్థుల తల్లి తండ్రులకు సమావేశం నిర్వహించి సమస్యలను విద్యార్థుల భవిషత్ పై చర్చించారు. ఈ కార్యక్రమం లో కెజిబివి ప్రిన్సిపాల్ మారుతి దేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి చైతన్య హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 03): పట్టణం లోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్లో శ్రీ పంచమి సరస్వతి జయంతి సందర్భంగా సరస్వతి పూజ,అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి పిల్లల అక్షరాభ్యాసం లో పాల్గొన్నారు. సెక్రెటరీ అండ్ ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్, కరస్పాండెంట్ ఎం. చంద్రశేఖర్ లు నూతనంగా వచ్చిన విద్యార్థులకు పలకలు, బలపాలు, తల్లిదండ్రులకు తాంబూలాలు ఇవ్వడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం లో పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



## బోడపాడు చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించిన టిడిపి నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 03): మండలం లోని బోడపాడు గ్రామ చెరువు అభివృద్ధి పనులను టిడిపి నాయకులు సోమవారం ప్రారంభించారు. నీటి సంఘం అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, బోడపాడు గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డిలు పనులు ప్రారంభించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బోడపాడు చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని బోడపాడు గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.

## నియోజకవర్గం లో ఐ వి ఆర్ ఆడియో కాల్ కలకలం




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఫిబ్రవరి 03):

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పనితీరుపై పార్టీ అధిష్టానం చేపట్టిన ఐ వి ఆర్ కాల్ వ్యవహారం, ప్రస్తుతం నియోజకవర్గం అంతటా కలకలం రేపుతుంది. అధిష్టానం నుండి వేరు వేరు ఫోన్ నెంబర్ల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఫోన్ లు వస్తున్నాయి. ఇప్పుడు అర్ధాంతరంగా ఇలా కాల్స్ రావడం పట్ల నియోజకవర్గం లోని తెలుగు తమ్ముళ్ళ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పార్టీ లోని అసమ్మతి వర్గం పూర్తిగా వ్యతిరేక వాదన వినిపిస్తున్నారు. చివరకు తీగ లాగితే డొంక కదిలినట్లు ఎవరు రోడ్డున పడతారో చూడాలి మరిఅని ఒకటే చర్చ జరుగుతుంది.



# కంభం సర్కిల్ ఆఫీస్, అర్ధవీడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ దామోదర్

- నేర నియంత్రణకై రాత్రిపూట గస్తీ ముమ్మరం చేయాలి
- ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని సూచన
- స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్యలు చోటు చేసుకోకుండా పటిష్ట నిఘా




అగ్ని న్యూస్,కంభం (ఫిబ్రవరి 03):

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కంభం సర్కిల్ ఆఫీస్, అర్ధవీడు పోలీస్ స్టేషన్ లను సోమవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ముందుగా సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ రూమ్, లాకప్ రూమ్, రైటర్ రూమ్, ఎస్సై రూమ్ లను పరిశీలించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సర్కిల్, పోలీస్ స్టేషన్లో నిర్వహించే రికార్డులు అన్నిటిని పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఆ కేసుల పరిష్కారానికి ఏ విధంగా కృషి చేయాలో పలు కీలక సూచనలు చేశారు. అంతేకాక నేరం జరిగాక కంగారు పడడం కంటే, నేరం జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని, అందులో భాగంగా సిబ్బంది పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల గ్రామాల్లో రాత్రిపూట గస్తీని ముమ్మరం చేయాలని, గ్రామస్తులతో మమేకమవుతు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. తద్వారా ఆ ప్రాంతాల్లో అల్లర్లు, గొడవలు, ఇతర నేరాలు జరిగే అవకాశాన్ని కొంతమేర తగ్గించుకోగలమని తెలిపారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతోగాను ఉపయోగపడతాయన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు, మహిళా పోలీస్ లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి, వారికి హెల్మెట్ యొక్క విశిష్టతను వివరించి హెల్మెట్ లేని వారికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసి వారిలో చైతన్యం కలిగించటం జరిగినది. ప్రజలకు పోలీస్ వ్యవస్థను మరింత చేరువ చేస్తూ స్నేహ పూర్వక పోలీసింగ్ అందించడం మన బాధ్యత. కనుక దానిని ఎవరూ విస్మరించవద్దని, ప్రజా సమస్యల పరిష్కారంలో మహిళ భద్రత విషయంలో రాజీ పడవద్దని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్రకంభం సిఐ మల్లికార్జున రావు,అర్ధవీడు ఎస్సై సుదర్శన్,కంభం ఎస్ఐ నరసింహారావు, బీవీ పేట ఎస్ఐ రవీంద్రబాబు సిబ్బంది ఉన్నారు.



# నామినేటెడ్ పదవుల్లో యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కోరిన జిల్లా యాదవ జేపీసీ



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఫిబ్రవరి 03):

నామినేటెడ్ పదవుల్లో యాదవులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా యాదవ జేఏసీ నాయకులు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు.గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా యాదవులకి అవకాశం ఇవ్వాలని, అలాగే మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు త్వరగా జరిగేలా ప్రభుత్వము మీద ఒత్తిడి తీసుకువచ్చి త్వరగా పూర్తి చేయాలని ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ నాయకులు ఓబిలిబోయిన వెంకటయ్య, యన్. పీరయ్య, పి.రాజశేఖర్, యన్.రాజయ్య, కోటిలింగాచారి తదితరులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)